# ఆఖరకు ఇదా?

"ఈశ్వరరావు"

సాయం సమయాల్లో — సైకతస్థలాల్లో — పిల్లగాలుల చిలిపిచేష్టలకు మురిసిపోతూ, విహరిస్తూంటే — అనుభవించే ఆ ఆనందం,—

వెన్నెలరాత్రులలో శశాంకుని చల్లని కిరణాల అమృతాన్ని అందుకుంటూంటే లభించే ఆ అమరానందం,—

అబ్బ !....ఇంకా యేమిటేమిటో........

అయ్యో !....ఇంకేం ఆనందం ? ఆయనలేని యీ అనాథకు, ప్రాణంలేని యీ ప్రతిమకు— జీవన్మృతయైన యీ అభాగ్యజీవికి....ఆనందంగాదు, వొట్టి అధోగతి !!!....

మా అన్యోన్యానురాగాన్ని — అమృతమయ జీవితాన్ని — చూడలేకపోయాడు .... ఆ పాడు భగవంతుడు ! ... భగవంతుడుకాదు, మాపాలిటి ప్రాణాంతకుడు !!....నా ఆత్మజ్యోతిని ఆర్పేశాడు! కనిపట్టి కాలగర్భంలో కలిపేశాడు!!....ఉస్స్!.... అబ్బా!...."

ఇంకా యెన్నెన్నో అగ్నికీలలు అతిఆవేశంగా — రౌద్రంగా — ఆవిడలో అలుముకున్నయి. కళ్ళముందెన్నో ప్రమోదదృశ్యాలు కనిపించి, విషాదాన్ని తినిపించినయి. పాపం, బుర్ర గిర్రున తిరిగినట్లయింది.

ఆవిడ కన్నీటికెరటాలు కన్నుగవలనుండి కళవళంగా పడుతూ, నవయౌవ్వనాన్ని వెలిగ్రక్కే చెక్కిళ్ళను మలినపరుస్తున్నాయి !

ఆ ఖేదమంతా—కాలగర్భంలో కలిసిపోయిన తన కాంతునికోసం ! పాపం !! అనాథ!....

ప్రక్కనే వున్న పసిపాపల కలకలారవాలు — ఆవిడను వూహాప్రపంచాన్నుంచి మేల్కొల్పాయి: దుఃఖాన్ని కాస్త కప్పుకోనిచ్చాయి.

పమ్యెదతో కళ్ళు తుడుచుకొని, ప్రయత్నంగా చిరునవ్వు తెచ్చుకుంటూ — పాతపద్ధతిగా పిల్లలను మందలించింది !...

చెప్పుల చప్పుడు.......ఎవరు వారు?....

ఇంకేముంది? ఇన్స్పెక్టరుగారి విజిట్. ఉలిక్కిపడుతూ లేచింది. నమస్కరిఁచి....ఉచితరీతిని సత్కరించింది, అధికారిని.

"పంతులమ్మగారూ, హాజరుపట్టీ !...." అధికారి ఆర్డరయింది.

"ఇంకా....హాజరు....వేయలేదండీ...."

"ఎందుకు వెయ్యలా? విజిట్ చెయ్యకపోతే, దొంగహాజరు వేద్దామనుకున్నావ్?....అవునా?.... ఇది రూల్సుకు వ్యతిరేకమని తెలీదా? ఆల్ యెసార్ట్ ఆఫ్ హంబగ్ స్కూల్స్ !....రికార్డులు సరిగా వుంచనందుకు నీ స్కూలు రికగ్నిషన్ యెందుకు తీసివేయరాదో సంజాయిషీ వ్రాసి యివ్వాలి !........" అని గ్రుక్క తిరగకుండా గర్జించి, విశ్రాంతి తీసుకోవడానికి వూరిచావడి దగ్గరకు వెళ్ళారు, ఇన్స్పెక్టరు మహాశయులు.

ఎంత ఎండలో ప్రయాణంచేసి విసుగుజెంది వచ్చినా తాబేదారులని అలా అగ్నిదీపికలకు గురిచేయవచ్చునా? గోరుచుట్టుమీద రోకటిపోటువలె, వియోగదుఃఖంతో ఒకవైపు కృశించిపోతూంటే, యీలా జబర్దస్తీ చూపితే మరెట్లా వుంటుంది మనస్సు ?—ఊఁ....స్త్రీకాబట్టి సరిపోయింది.... లేకుంటే తెలిసేది !!....

* * *

రాత్రి తొమ్మిది గంటలయివుంటుంది. ప్రకృతి వాతావరణం సాఫీ; కాని .... ఇన్స్పెక్టరుగారికి బుర్రమాత్రం అల్లకల్లోలంగా వుంది !.... ఆలోచిస్తున్నాడు; నిరీక్షిస్తున్నాడు, ఆత్మృతగా:....

అడుగులచప్పుడు అప్పుడే!....

"నమస్కారాలండీ!...." అప్పుడే విని పించింది.

"ఒహ్హో! .... ఇలారండి .... కూర్చోండి!.... ఏం....ఇప్పుడొచ్చేరు?...." మందస్మితంగా

"తమరు రమ్మని కబురంపారు కదండీ?...."

"ఆ....అవును. అవును....ఏదో కొన్నిసలహాలు యిద్దామని...."

"తప్పకుండా అనుగ్రహించండి."

"మనం మనుష్యమాత్రులం. ప్రపంచంలో ఎన్నెన్నో సుఖదుఃఖాల నెదుర్కొనవలసి వుంటుంది. సరే,....జరిగిపోయినదేదో జరిగిపోయింది!.... మీరు హాజరు వేయనందుకు.... నేనేమీ యిక అనదలుచుకోలేదు!....ఇక, ప్రస్తుతాన్నిగురించి ఆలోచిద్దాం!...."

"...................."

"ఆ....ఈ స్కూలుమీద వచ్చేగ్రాంటు మీకు సరిపోతుందా?"

"అయ్యో!....ఎక్కడ సరిపోతుంది!"

"పోయినసంవత్సరం ఎంతగ్రాంటు యివ్వబడింది?"

"నేలు గ్రాంటు వచ్చిందండి!"

"పాపం,....నేలు గ్రాంటే!....మీ ఖర్చులకుగూడా చాలదే!—"

"ఏమీ, చాలదండి!...."

"అయితే,....పాపం!....మీరు నిజంగా చాల కష్టపడుతుండాలి...."

"...................."

"ప్చ్!....నేనేమైనా సాయం చేయగలనా అని ఆలోచన!...."

"చిత్తం. మీచేతుల్లోనేవుంది మాజీవితం. మీరు దయచేస్తే కానిదేముంది!"

"పిచ్చిదానా!—మాచేతిల్లో యేమీలేదు! అంతా పైవారియిష్టం. అయినా, ప్రయత్నిస్తా. తర్వాత ....మీ అదృష్టం!...."

"తమరు గట్టిగా....వ్రాయండి .... తర్వాత దేవుడే....దిక్కు!...."

"పై నెలలోనేగదూ గ్రాంటుపరీక్ష? జ్ఞాపకం చెయ్యండి. అధికార్లతోకూడ మాట్లాడతాను. అయితే, ఒక విషయం: వారు పతివలమేమైనా

# చోరీ

శ్రీ క్రరా సంజీవరావు

యజమాని వర్తకుని యింటెలుక, గుమాస్తాయింటెలుక కాలవ దగ్గర కలిసాయి.

"అదేమిటే, అలా చిక్కిపోతున్నావు రోజురోజుకి?" అంది వర్తకుని యింటెలుక తోటిజీవిమీద సానుభూతి కనబరుస్తూ.

"ఏది! ఈ రెండంగుళాల పొట్టా నింపుకోడానికి ఒక్కబియ్యపుగింజా దొరకటం లేదు. ఇప్పటికి రెండురోజుల్నుంచి యింట్లో తిండిలేక, పాపం చాలా అవస్థపడుతున్నాడు మా యజమాని" అని నిట్టూర్చింది గుమాస్తా యెలుక.

"అబ్బ, ఎక్కడచూసినా యీ ఏడుపే! ధర్మాధర్మవిచక్షణ దూరంగా పోయినయ్! మనకు తిండిలేకపోతే, సాహసించాలి. స్వతంత్రించాలి" ఇదంతా చాలా సుళువైనపనిలాగు మాట్లాడింది వర్తకునియింటెలుక.

"ఈ అల్పజీవాన్ని నిలబెట్టుకోలేని నేను సాహసించేదేమిటి! అయితే నువ్విలా తెగ బలిసిపోతున్నావుకదా,—నీకు తిండెక్కడిది?" అంటూ గుమాస్తా ఎలక ప్రశ్నించింది.

"నాకేం కొదువ! మా యజమానికొట్లలో బోలెడు ధాన్యం, రాయలసీమలో, బెంగాలులో, జనం పురుగుల్లా చచ్చిపోతున్నారట. మా యజమాని దూరదృష్టికలవాడు కాబట్టి ముందుగానే జాగ్రత్తపడ్డాడు. కష్టపడకుండా కావలసినంతతిని, మిగిలింది నాపిల్లలకిస్తూ కాలక్షేపం చేస్తున్నాను" వర్తకుని యింటెలుక గర్వంగా అంది.

"తోటిప్రాణులు ఆకలితో అటమటించిపోతుంటే, వారిశ్రమనించి కూర్చిన లాభం వ్యయం చేయటం దొంగతనం కాదూ" కోపంతో ముఖం ఎఱ్ఱబారింది గుమస్తా ఎలక్కి,

"అది వారి వ్యాపారం; పోనిలే దానికేంగాని, నిన్నుచూస్తుంటే చాలా జాలివేస్తుంది. మా యింటికి రా నీకు కావలసినంత...."

"ప్రాణం పోయినా నేనీదొంగసొమ్ము తినను" రోషంతో రెండుసార్లు తోకను క్రిందకుకొట్టింది గుమస్తా ఎలుక.

వర్తకుని ఇంటెలుక బోధపర్చింది, అది దొంగతనంకాదని; గుమస్తా ఎలుక్కి కోపం చల్లారింది. ఆకలిబాధ హెచ్చింది, ఈ క్షుద్బాధ తననోటినుంచి 'ఉ' మనిపించింది.

రెండూ కొట్లో దూరేయి! అబ్బ, ఎంత ధాన్యం! ఎంతధనం!! గుమస్తాఎలక్కి భయంవేసింది. ఆ బస్తాల్లో తనకు మల్లె చిక్కిపోయిన ఎలుకలు ఎన్నో కనబడ్డాయి. ఆకొట్లో ఎన్నో ఎలుకలు చచ్చిపడిఉన్నాయి. కుళ్ళిపోతున్న వాటి శల్యాలు దుర్గంధం గదంతా ఆవరించింది.

"నీ కడుపునిండాతిను. ఇదంతా నువ్వే అనుభవించు, మనతోటి జీవులు ఎన్ని గింజ ల్లేక చచ్చిపోతున్నా మనకేం" అన్నది వ్యాపారి యెలుక.

ఆ కంపులో, ఆ చీకట్లో గుమస్తా ఎలక్కి ఏమీతోచలేదు. భయంతో వొణికిపోతూంది.

"వెళ్ళిపోదాం పా, ఇది ధాన్యరాశికాదు; శ్మశానవాటిక. అల్పులమైనా మనకీ జ్ఞాపకం ఉంది. మన ధర్మానికి వ్యతిరేకంగా వెళ్ళొద్దు" అంది గుమస్తాఎలుక. వ్యాపారియెలుక మాట్లాడకుండా, గింజలు కొరుకుతుంది. దఢీమని శబ్దమైంది. బలహీనమైన గుమాస్తా ఎలక స్మృతితప్పి పడిపోయింది. వ్యాపారి ఎలుక తన కన్నంలోకి దౌడుతీసింది.

"దొంగముండా! ఇతర్లు కష్టపడికూర్చింది తేరగా కూచునితింటావటే" వ్యాపారి గర్జించాడు చేతిలోని కర్రవిసుర్తూ. గుమస్తా ఎలుక అల్పజీవం అనంతంలో కలిసిపోయింది. కంపు, చీకటి మరింత హెచ్చయింది.

---

చూచుకుంటాన్లే! కాని, నీవొక్క సహాయం చెయ్యాలి....పంతులమ్మా!...."

"ఏమిటో సెలవివ్వండి....తప్పకచేస్తాను!.."

"మరి....నిజంగా?...."

"నేనూ....నీలాగే....ఒక దౌర్భాగ్యజీవిని!... నేనూ, నా కమలా చిలకా గోరువంకల్లా జీవిస్తూ వుండేవాళ్ళం. దేహం వేరేకాని, ఆత్మమాత్రం ఒకటి; కాని,....నా దౌర్భాగ్యంవల్ల కాలచక్రం నన్ను యేకాకిగాచేసింది!....కమలను కబళించింది!!..."కాస్త రుద్ధకంఠుడైనాడు.

"అయ్యో!....మీకూ....నాలాగే! ...." సానుభూతి చూపింది.

"ఇల్లాగ సానుభూతిగ అన్నవారే లేకపోయారు,....పంతులమ్మా!...."

"...................."

"ఎన్నాళ్ళు యీ దుర్భర ఏకాంతజీవితాన్ని గడపాలో?....అబ్బ!....ఈ బాధనివారణకు ఒక్క ఉపాయాన్నిచెప్పేవారే కన్పించరే! .... పంతులమ్మా! ...నీవన్నా చెప్పవూ?.... నీకు....యెంతో కృతజ్ఞుడ్ని!...."

"అర్థంకాలేదా?....నిజం!"

"...................."

"అయ్యో, పిచ్చిదానా!....నీవు నాకు దైవమిచ్చిన దేవతవని అర్థం చేసుకోలేకపోతున్నావు! ....ఇప్పుడైనా....అర్థం...."

"...................."

"మౌనం అర్ధాంగీకారమా?—సిగ్గెందుకు.... పిచ్చి...." ఉబ్బుకువచ్చిన వుద్రేకంతో....దగ్గిరకుపోయి, చేయిపట్టుకొని .... ముఖంపై ముఖం ఆనించబోయాడు.

చటుక్కున చేయి విదిలించి, అదిరిపోతూ వెనక్కివెళ్ళింది పంతులమ్మ. నోటమాట రావడం లేదు!—కళ్ళుమాత్రం కొరకొరాచూస్తున్నాయ్:

మళ్ళీ ముఖంమీదికి రాబోయాడు ఇన్స్పెక్టర్,....ఏదో ఆవేశాన్ని మాటల్ని....దొర్లిస్తూ—

"ఛా!....అవతలవుండు!.... తాకితే,....ఊ.... జాగ్రత్త!...." చండిక అయిపోయింది పంతులమ్మ!....

"నువ్వే జాగ్రత్త!....సర్టిఫికేట్ కాన్సిల్ వాల్లే!....వెధవ .... అధికారబలంతో.... యీలాగా ఎందర్ని మానభంగం చేసావో!-ఎందర్ని బెదిరించావో!....పరువు ప్రతిష్టలు లేక....నీ అడుగులకు మడుగులొత్తే కొందరు పంతులమ్మల్లాగ నేనూ, అనుకొంటివా?....ఛీ!...." ఒకవైపు రోదనం, మరోవైపు క్రోధం—ఒక్కలా పని చేశాయ్?....

హుమ్మని మీదపడ్డాడు,....కసిగా! .... ఉన్మత్తంగా!!....చటుక్కున తలుపుతెరుచుకొని.... బయటపడింది పంతులమ్మ!....గొళ్ళెం వెయ్యనందుకు పశ్చాత్తాపంగా—నివ్వెరపాటుగా—అటే చూస్తూ వుండిపోయాడు ఇన్స్పెక్టర్.—

*    *    *

మరికొన్నినాళ్ళకే....ఆ యిన్స్పెక్టరుగారికీ, పంతులమ్మకూ—రిజిస్టర్ మ్యారేజి జరిగినట్లు-- సెంటర్ క్లాస్ పంతుళ్ళంతా చెప్పుకున్నారు.

మొదటిసంగతి .... బహుశాఖలగ .... విని, పెంచుకుంటూన్న పంతుళ్ళకు—యీ నిజమైన వార్త ఆశ్చర్యం గలిగించింది" "ఆఖరకు